క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ

భువనగిరి : భువనగిరి తహసీల్దార్‌గా అంజిరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన కొప్పుల వెంకట్‌రెడ్డికి డిప్యూటి కలెక్టర్‌గా పదోన్నతి రావడంతో బదిలీపై వెళ్లారు.
మోత్కూరు : మోత్కూరు తహసీల్దార్‌గా రాంప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన షేక్ అహ్మద్ నల్లగొండ జిల్లాకు బదిలీపై వెళ్లారు.
ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల తహసీల్దార్‌గా కృష్ణలాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ జయమ్మ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లారు.
అడ్డగూడూరు : అడ్డగూడూరు మండల తహసీల్దార్‌గా అమ్మనంటి శేషగిరిరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన దశరథనాయక్ బదిలీపై వెళ్లారు.
తుర్కపల్లి: మండల తహసీల్దార్‌గా దేశ్యనాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే రైతులు, ప్రజా సమస్యలను పరిష్కరిస్తానన్నారు.
బొమ్మలరామారం : మండల తహసీల్దారుగా శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన పద్మ సుందరి హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

భువనగిరి: కాంగ్రెస్ పట్టణ మాజీ అధ్యక్షుడు బీసుకుంట్ల సత్యనారాయణ గురువారం బీఆర్‌ఎస్ నాయకుడు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లోలో చేరారు. సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. కార్యక్రమంలో ధర్మరాజు, రాంచందర్, శ్రీనివాస్, బాలరాజ్, వినయ్ కుమార్,నితిన్, ఎండీ అమీద్, మల్లేష్ యాదవ్, శంకర్, వినోద్‌కుమార్ ఉన్నారు.

ఆస్పత్రిలో వసతులు కల్పించాలని వినతి

భువనగిరిటౌన్ : పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో వసతులు కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో కనీస సౌకర్యాలు, వసతులు లేక ఆస్పత్రికి వచ్చే ప్రజలు, రోగులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ మజహార్‌పాష, కృష్ణారెడ్డి, రమేష్, సిరికొండ శివకుమార్, ముత్యాల మనోజ్, షానూరు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌కు..

గుండాల : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, ఎండీ.ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

వలిగొండ : మండలంలోని ఎం.తుర్కపెల్లి గ్రామంలో గురువారం భవన నిర్మాణ కార్మికుల సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బుర్ర లక్ష్మీనరసింహ, అధ్యక్షుడిగా తోటకూర మహేష్, ఉపాధ్యక్షుడిగా ఉప్పుల శంకరయ్య, ప్రధానకార్యదర్శిగా మానసంపెల్లి తిరుమలేశ్, సహాయకార్యదర్శిగా మానసంపెల్లి శ్రీరాములు మరికొంతమంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాదారపు మల్లేశం, శ్రీశైలం, నరేష్,ఎలేందర్,యాదయ్య, మత్స్యగిరి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లు ఇవ్వాలి

సంస్థాన్ నారాయణపురం: అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని సర్వేల్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోనూరి వీరారెడ్డి, సుర్వి రాజు, భిక్షపతినాయక్, శివాజీ, లింగస్వామి, బూస శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

రైతు, యూత్ డిక్లరేషన్లపై ఇంటింటి ప్రచారం

మోత్కూరు : మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ రైతు, యూత్ డిక్లరేషన్‌పై ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కార్యదర్శి, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మమతానాగిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్, పాలోజు శేఖరాచారి, అవిశెట్టి కిరణ్, తొంట నరేందర్, శ్రీను, నరేందర్, వినోద్, మహేష్ పాల్గొన్నారు.

కాందిశీకుల భూములు కాపాడాలని వినతి

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని కాందిశీకుల భూములను కాపాడాలని కోరుతూ గురువారం ఆర్డీఓ జగన్నాథరావుకు గురువారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల కోట్ల రూపాయల విలువ చేసే భూములను ప్రభుత్వ స్వాధీనం చేసుకొని నిరుపేదలకు పంపిణీ చేయాలన్నారు. కొంతమంది తామే వారసులమంటూ భూములను కబ్జా చేసే కుట్రలకు తెరలేపారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్, మండల అధ్యక్షులు సుర్వి నర్సింహ్మ, బోయ దేవేందర్, బత్తుల శ్రీహరి, నర్సింహ, శేఖర్, రాజేష్, భార్గవ్, మైసయ్య, నర్సింహ, రాజిరెడ్డి, విక్రమ్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరి : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పంట రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మహేందర్ నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, ఏవీ కిరణ్‌కుమార్, పాండు, శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాష్, డైరెక్టర్లు గుర్రం సురేందర్‌రెడ్డి, జిట్టా లక్ష్మారెడ్డి, రవికుమార్, వెంకటేష్, పాండు, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో గురువారం బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మారపు సురేష్, సింగిల్ విండో డైరెక్టర్ గుమ్మడి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : రైతులను రాజుగా చేసేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధ, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. రైతులకు సీఎం కేసీఆర్ రూ.లక్ష రుణమాఫీ చేసినందుకు గాను పట్టణంలో రైతులు, బీఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాటంరాజు, గౌళికార్ అరుణ, ఆవుల మమత, వెంకటయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, బాలయ్య, రాజు, స్వాతి, భాస్కర్‌గౌడ్, మహేష్, స్వామి, అయిలయ్య, సయ్యద్ బాబా పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లిలోని పీఏసీఎస్ సహకార బ్యాంకు ఆవరణలో రైతులు కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రేపాక స్వామి, ఎంపీటీసీ రేపాక మానిక, రమేష్ గౌడ్, శ్రీనివాస్, క్రిష్ణ, ఉపేందర్, రాంచంద్రు, బిక్షం గౌడ్, అలివేల రంగారెడ్డి, జహంగీర్ గౌడ్, అజ్జు, అచ్చిన క్రిష్ణస్వామి పాల్గొన్నారు.

మోత్కూరు : రైతుల పంట రుణాలను మాఫీ చేస్తూ సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్‌ఎస్ నాయకులు గురువారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి అంబేద్కర్ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. స్థానిక సింగిల్‌విండో కార్యాలయం వద్ద ధాన్యాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రచ్చ కల్పన, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, కళ్యాణ్‌చక్రవర్తి, సింగిల్‌విండో చైర్మన్ కె.అశోక్‌రెడ్డి, తీపిరెడ్డి మేఘారెడ్డి, సోంమల్లు, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, రాంపాక నాగయ్య, తిరుమలేష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామంలో గురువారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పలువురు రైతులు, బీఆర్‌ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమితి కన్వీనర్ పనుమటి మమతానరేందర్ రెడ్డి , ఎంపీటీసీ చిగురి భారతమ్మ గోపాల్, చిగురి జంగయ్య, రైతులు దండెబోయిన ముత్తయ్య, పల్లె ముత్యాలు,రాజమల్లు, బాల నర్సింహ, పరమేష్, వెంకటేశం, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలో గురువారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ.ఖలీల్, మోత్కూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మండల రైతు కోఆర్డినేటర్ గడ్డమీది పాండరి, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్, రాంమల్లు, శ్రీనివాస్, సర్పంచ్‌లు సైదులు, ఎంపీటీసీ శ్రీశైలం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీ ప్రకటనతో బీఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో గురువారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఇల్లందుల మల్లేష్‌గౌడ్, పైళ్ల సత్యనారాయణ, ఎగ్గిడి కృష్ణ, నవీన్‌రెడ్డి, బురాన్, మోహన్‌గౌడ్, పైలాబ్‌రెడ్డి, స్వామిగౌడ్ ఉన్నారు.

ఆత్మకూరు(ఎం) : దేశంలో రైతును రాజును చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని రైతు సమితి జిల్లా కోఆర్డినేటర్ కొల్పుల అమరేందర్ అన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ ప్రకటించడంతో గురువారం మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, రైతు సమితి జిల్లా సభ్యులు కోరె భిక్షపతి, బీసు ధనలక్ష్మి, మోత్కూరు మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లగ్గాని రమేష్‌గౌడ్, ఉప్పలయ్యయాదవ్, భాను, సర్పంచ్‌లు సత్తయ్య, నర్సింహారెడ్డి, మహేందర్‌రెడ్డి, యాదమల్లు, పర్వతాలు, వెంకన్న పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలోని సుభాష్ సెంటర్‌తోపాటు వెల్లంకి, ఇంద్రపాలనగరం, మునిపంపుల రైతువేదికల వద్ద గురువారం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు ఎడ్ల మహేందర్‌రెడ్డి, రేఖ యాదయ్య, ఎంపీటీసీలు నర్సింహ, పారిజాత, ఆమేర్ మార్కెట్ వైస్ చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్, రైతు సమన్వయసమితి అధ్యక్షుడు మాధవరెడ్డి, పున్న జగన్మోహన్, బలరాం, మల్లేశం, సాయి, రాములు రమేష్, వెంకటేశం, అశోక్, అయిలయ్య, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి అన్నారు. పంట రుణాలు మాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం పట్టణకేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి, సత్తయ్య, నల్ల కిష్టమ్మ, రాజమల్లేశ్, మల్లేశ్, శ్రీనివాస్‌రెడ్డి, సహదేవ్, బొక్క బాల్‌రెడ్డి, శివరాజ్ పాల్గొన్నారు.

రాజాపేట : రైతుల పంట రుణాలు మాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో గురువారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దూదివెంకటాపురం గ్రామంలో వ్యవసాయ పొలంలో వరినారుతో కేసీఆర్ పేరు రాసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు బాలలక్ష్మి, ఎంపీపీ బాలమణి, జెడ్పీటీసీ గోపాల్ గౌడ్, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, నర్సింహులు, వీరేశం, కనకరాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : రైతుల పంట రుణాలు మాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి, సింగిల్‌విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు కె.ప్రభాకర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, బాలెంల త్రివేణి, గజ్జెల్లి రవి, పరమేష్, అరవింద్, పాశం విష్ణువర్ధన్‌రావు, విద్యాసాగర్, వెంకటయ్య, పరమేష్, జ్యోతి, ఆనందాచారి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలోని తెలంగాణ విగ్రహం వద్ద గురువారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి , పీఏసీయస్ చైర్మన్ నర్సింహ రెడ్డి, సర్పంచ్‌లు మల్లప్ప, మల్లేశం, శాగర్ల వాణిపరమేశ్, అమలబాలక్రిష్ణ, రహేమత్ షరీఫ్, భాస్కర్‌నాయక్, సత్తయ్య, రఘురాములు, నల్ల శ్రీకాంత్, వెంకటేశ్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల అయోధ్య , సర్పంచ్ బాలెంల త్రివేణి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, పూలపల్లి జనార్దన్ రెడ్డి , పాశం విష్ణువర్ధన్ , విద్యాసాగర్, పరమేష్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: పంట రుణాలు మాఫీ చేస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్‌ఎస్ నాయకులు గురువారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండలంలోని గుడిమల్కాపురంలో పలువురు రైతులు, బీఆర్‌ఎస్ నాయకులు వరినారు కట్టలతో కేసీఆర్ అని రాసి కృతజ్ఞత తెలిపారు.

చౌటుప్పల్ : వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. రైతులకు రుణమాఫీ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్‌ఎస్ నాయకులు గురువారం పట్టణ కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ అంజయ్య, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, నిరంజన్, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు యాదగిరి, వేణుగోపాల్, శ్రీనివాస్, పర్వతాలు, మల్లేశం, శ్రీశైలం, వెంకటయ్య, బాలరాజు, సూర, లక్ష్మయ్య, మల్లయ్య, కిష్టయ్య, యాదయ్య, లింగస్వామి, వెంకటయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. పంట రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండల కేంద్రంలో బస్టాండ్ చౌరస్తాలో, పీఏసీఎస్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూదేబాల్ నర్సింహ, గూదే బాల్ నర్సింహ, నాయకులు గుర్రాల లక్ష్మా రెడ్డి, కొండోజు అంజనేయులు, వడ్లకొండ అనంద్, జూపల్లి భరత్,కట్టా శ్రీకాంత్ గౌడ్, రాజన్, పాపిరెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.



భువనగిరి : కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



యాదగిరిగుట్ట : కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



మోత్కూరు : సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



భూదాన్‌పోచంపల్లిలో..



సంస్థాన్ నారాయణపురం: వరినారుతో కేసీఆర్ పేరు రాసి కృతజ్ఞతలు తెలుపుతున్న రైతులు



చౌటుప్పల్ లో..

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

వలిగొండ : మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నూతి రమేష్‌రాజు మాట్లాడుతూ మణిపూర్ ఘటనపై ప్రధాని మోదీ స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోళ్ల శ్రీనివాస్, మాటూరి బాలరాజు, మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, పాస్టర్లు రవీందర్, బాలరాజు, బినేశ్వాల్, విమల్ కుమార్ , లాజరాస్, సరత, శాంతమ్మ పాల్గొన్నారు.

మోత్కూరు : మణిపూర్‌లో జరుగుతున్న హింసను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదుపు చేయాలని క్రైస్తవ సంఘాల మండల ప్రతినిధులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య రగులుకున్న హింసకుకి తెగకు చెందిన క్రైస్తవులను హింసించి మహిళలను నగ్నంగా రోడ్డుపై ఊరేగించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. మణిపూర్‌లో శాంతి నెలకొనే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల పాస్టర్ బాకి పరంజ్యోతి, సూరారం అనసూర్య, కాపర్తి సైమన్, విజయరాజు, వాసు, నతానియల్, కె.బాబు, ఫాల్ పాల్గొన్నారు.



వలిగొండ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నూతి రమేష్

సంక్షిప్త సమాచారం

యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా రమేశ్

తుర్కపల్లి: యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా వల్లెపు రమేశ్‌ను నియమిస్తూ ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నందర్‌రాజ్‌గౌడ్ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా మాదగోని శేఖర్

చౌటుప్పల్ : యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా మండలంలోని జైకేసారం గ్రామానికి చెందిన మాదగోని శేఖర్ నియమితులయ్యారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి గురువారం నియామక పత్రాన్ని అందజేశారు.

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

భువనగిరి : భువనగిరి పెద్ద చెరువు కట్టపై 11 కేవీ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరుతూ భువనగిరి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం పట్టణ విద్యుత్ ఇన్‌చార్జ్ ఏఈ రవీందర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు పట్నం కపిల్, సుర్వి శ్రీనివాస్, దేవరకొండ నర్సింహ్మాచారి, కిషన్, రాళ్లబండి కృష్ణాచారి, గీత కొండల్, మల్లికార్జున్, రాజు, వినోద్, ఈశ్వర్, గిరిధర్, సురేష్, వెంకటరమణ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : మండల పరిధిలోని అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు బత్తుల రాములును బీజేపీ జిల్లా నాయకుడు అర్ధ వెంకట్‌రెడ్డి గురువారం పరామర్శించారు. అనంతరం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బత్తుల జంగయ్య, సత్తయ్య, సాయి, యాదయ్య, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, వెంకటేశం, చేతన్, మహేష్ పాల్గొన్నారు.

ఈదులవాగుపై వంతెనను నిర్మించాలి

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి- రంగమ్మగూడెం గ్రామల మధ్య ఉన్న ఈదులవాగుపై వంతెనను నిర్మించాలని సీపీఎం మండలకార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం కోరారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో ఈదులవాగులో నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల సైదులు, కన్నెబోయిన యాదయ్య, నడిగోటి రమేష్, అరూరి దామోదర్, శివ, గణేష్ పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

రాజాపేట : తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమణ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం నెమిల ఉన్నత పాఠశాలలో నులిపురుగు నివారణ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. అదేవిధంగా మండలంలోని బేగంపేట, రేణికుంట, నెమిల తదితర గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

భువనగిరిటౌన్ : మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు మాయ కృష్ణా , ఎల్లయ్య, కొండయ్య, రాములు, నర్సింహా, యాదగిరి, శాంతమ్మ ఉన్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

ఆత్మకూరు(ఎం) : గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను చేపట్టి దోమలను నివారించాలని ఎంపీడీఓ బండారి యాదగిరి అన్నారు. గురువారం మండలంలో ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశుద్ధ్య సమస్య, మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలకు సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఎంపీఓ పద్మావతి, ఏపీఓ బి.రమేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

ఆలేరురూరల్ : పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేగుల్లో పరాన్న జీవులుగా ఉండే నులి పురుగులు పిల్లలు తీసుకున్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరానికి అందకుండా చేస్తాయన్నారు. దీంతో పెరుగుదల కుంటుపడడంతో పాటు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ నవీన్, వైద్యసిబ్బంది పెద్దలక్ష్మి, ఏఎన్ఎంలు సత్యావతి, ఆశావర్కరు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణ పరిధిలోని కొత్త గుండ్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారుద. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆవుల మమతసాయి, గౌళికార్ అరుణ రాజేష్, కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, కె.స్వాతి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మాసాయిపేట గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఎంపీపీ చీర శ్రీశైలం గురువారం ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంటేరు సువర్ణ, డాక్టర్ మాధురి, సీహెచ్ఓ వెంకటయ్య, సూపర్‌వైజర్ హేమలత, మమత, జానకి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థల్లో గురువారం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ చేశారు. పట్టణ కేంద్రంలోని బాలికల గురుకులంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మండల వైద్యాధికారి చింతకింది కాటంరాజు, లింగోజిగూడెంలో కౌన్సిలర్ బండమీది మల్లేష్‌లు పాల్గొని మాత్రలు పంపిణీ చేశారు.

గుండాల : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు గురువారం ఎంపీపీ అమరావతి ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ హైమావతి, ప్రసన్న, హెల్త్ సూపర్‌వైజర్ నాగజ్యోతి, భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం స్వర్ణలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్ పాల్గొన్నారు.

మోటకొండూర్ : ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా వేయించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విజయ్ అన్నారు. గురువారం మండల వ్యాప్తంగా ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. కార్యక్రమంలో వైద్యులు మోసెస్, ప్రభాకర్, ప్రవీణ్, సునంద, యాకయ్య, అంజయ్య ఉన్నారు.

మోత్కూరు : పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని మోత్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, ఎంపీపీ రచ్చ కల్పన అన్నారు. మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా ఫుడ్ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ సుమన్ కళ్యాణ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో హేమంత్‌కుమార్, డాక్టర్లు అమరావతి, నిరోష, రాంప్రసాద్, అరుణకుమారి, కృష్ణ, రాములమ్మ, సైదమ్మ పాల్గొన్నారు.

రామన్నపేట : పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి అన్నారు. మండలంలోని కక్కిరేణి గ్రామంలో గురువారం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యాధికారి అశ్వినికుమార్, ప్రధానోపాధ్యాయుడు ప్రద్యుమ్నాచారి, ఎంఎల్‌హెచ్‌పీ రాణి, సూపర్‌వైజర్ గోపాల్, కేతమ్మ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని పెద్దతండా గ్రామంలో గురువారం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ బాబునాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేశ్, ఆశావర్కర్ జ్యోతి, జ్ఞానేశ్వరీ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ గుత్త ఉమాదేవి, సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలి

భువనగిరిటౌన్ : మణిపూర్ సంఘటనపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఎండగట్టాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ అన్నారు. గురువారం మణిపూర్‌లో జరిగిన హింసను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ మజర్ పాషా (బబ్లూ) , జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి స్టాన్లీ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక రహదారి బంగ్లా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్, ప్రవీణ్, గిరీష్, మనోజ్, కృష్ణారెడ్డి, మధు, శివ, ఉడుత కార్తీక్ పాల్గొన్నారు.

108వాహనం ప్రారంభం

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరైన 108 అంబులెన్స్‌ను గురువారం ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూదేబాల్ నర్సింహ, గూదే బాల్ నర్సింహ, లక్ష్మా రెడ్డి, కొండోజు అంజనేయులు, వడ్లకొండ అనంద్, జూపల్లి భరత్,కట్టా శ్రీకాంత్ గౌడ్, రాజన్, పాపిరెడ్డి పాల్గొన్నారు.

ఇష్టంతో చదివి లక్ష్యాన్ని చేరాలి

చౌటుప్పల్ : ఇష్టంతో చదివి లక్ష్యాన్ని చేరాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణ కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకులంలో 2022–23 విద్యా సంవత్సరం పదవ తరగతిలో 10జీపీఏ సాధించిన 09మంది విద్యార్థినులకు రూ. 10వేల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరోజిని, కౌన్సిలర్లు ఎండీ.బాబాషరీఫ్, బండమీది మల్లేష్, ఆలె నాగరాజు, సుల్తాన్ రాజు, ఊడుగు శ్రీనివాస్, సాయిలు, బాలకృష్ణ, కానుగుల వెంకటయ్య, ఎండీ. ఖలీల్ ఉన్నారు.

నూతన పీఆర్‌సీ అమలు చేయాలి

మోత్కూరు : రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు జూలై 23నుంచి నూతన పీఆర్‌సీని అమలు చేయాలని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు వారోత్సవాల్లో భాగంగా గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పసునూరి సుధాకర్ పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

రామన్నపేట : వర్షాలకు దెబ్బతిన్న కల్వర్టులు, రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి కోరారు. రోడ్డు మరమ్మతులు చేపట్టాలని గురువారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, నాగటి ఉపేందర్, కందుల హన్మంత్, గొరిగె సోములు, వేముల సైదులు, ఎండీ రశీద్ తొల్పునూరి శ్రీనివాస్ శానగొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని..

వలిగొండ : స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్ రావు కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాటూరి బాల రాజు , మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామీ, తుర్కపెల్లి సురేందర్, కాల్కురి రామ్ చెంద్రమ్,ఈర్లపెల్లి ముత్యాలు, కందాడి సత్తిరెడ్డి,కవిడే సురేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం



శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న గొంగిడి దంపతులు

యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు బాగుండాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి దంపతులు చేపట్టిన మహా చండీ యాగం గురువారం నాల్గవ రోజుకు చేరుకుంది. యాగంలో భాంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని కంచిపీఠ సిద్ధాంతి పాండురంగశాస్త్రి, సుబ్రహ్మణ్య సిద్ధాంతి ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ మహా చండీ యాగం శుక్రవారం మహా పూర్ణాహుతితో ముగియనుంది. పూర్ణాహుతి అనంతరం మహా చండీ యాగానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని పెట్టనున్నట్లు తెలిపారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : ఎమ్మెల్యే



రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం మండలకేంద్రంలో రూ 8.50కోట్ల వ్యయంతో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ చిట్యాల–భువనగిరిరోడ్డు విస్తరణ పనులు పూర్తయితే రామన్నపేటకు కొత్త శోభ వస్తుందన్నారు. సుభాష్ రోడ్డు వెంటగల దుకాణాల యజమానులతో మాట్లాడారు. మండల పరిషత్ కార్యాలయంలో రామన్నపేటతో పాటు వివిధ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఆయనవెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, కార్యదర్శి పోచబోయిన మల్లేశం సర్పంచ్‌లు ఎడ్ల మహేందర్‌రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, ఉప్పు ప్రకాష్, రేఖ యాదయ్య, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, ఎండీ ఆమేర్, ఉపసర్పంచ్ కిషన్, పున్న జగన్మోహన్, పోతరాజు సాయి, సంతోష్, రామిని రమేష్, ఆముద లక్ష్మన్ పాల్గొన్నారు.

'తొలిమెట్టు' పై అవగాహన

గుండాల : మండల కేంద్రంలో తొలిమెట్టు 8రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు బోధిస్తున్న ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్స్ శ్రీధర్, నాగార్జున, సుద్దాల కాంప్లెక్స్ హెచ్ఎం శ్రవణ్‌కుమార్, కోర్సు ఇన్‌చార్జ్, గుండాల కాంప్లెక్స్ హెచ్ఎం ఐతరాజు గిరివర్ధన్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.